క్లుప్తంగా

సీఎంను కలిసిన యుగంధర్


సీఎంతో యుగంధర్

ఖమ్మంవన్‌టౌన్‌: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, జిల్లా కాంగ్రెస్‌ నాయకుడు యుగంధర్‌ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం



సిల్వర్‌ మెడల్‌తో శ్రీను

ఖమ్మంవన్‌టౌన్‌: నగరంలోని 51వ డివిజన్‌ నివాసి ఐనాబత్తుల శ్రీను బెంగుళూర్‌లో జరుగుతున్న 6వ ఇండియన్‌ ఓపెన్‌ పారా అథ్లెటిక్‌ ఛాంపియన్‌షిప్‌ 2024 పోటీలలో పాల్గొనడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌ ఆర్థిక సాయం అందించారు. ఈనేపథ్యాన ఎఫ్‌ 35 విభాగం షాట్‌పుట్‌లో శ్రీను సిల్వర్‌మెడల్‌ సాధించాడు. ఈ సందర్భంగా తన విజయానికి సహకరించిన తుమ్మల యుగంధర్‌కు శ్రీను కృతజ్ఞతలు తెలిపాడు.

సీఎన్‌జీ గ్యాస్‌ ఫిల్లింగ్‌ స్టేషన్‌ ప్రారంభం

ఖమ్మం సహకారనగర్‌: నగరంలోని రాపర్తినగర్‌ బైపాస్‌ రోడ్‌లో ఉన్న హెచ్‌పీసీఎల్‌ పెట్రోల్‌ బంక్‌లో సీఎన్‌జీ గ్యాస్‌ ఫిల్లింగ్‌ స్టేషన్‌ను 50వ డివిజన్‌ కార్పొరేటర్‌ రాపర్తి శరత్‌కుమార్‌, గ్యాస్‌ ఫిల్లింగ్‌ స్టేషన్‌ యజమాని ధరావత్‌ కీమానాయక్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆటో యూనియన్‌ నాయకులు పాల్గొన్నారు.

మహిళకు పాముకాటు

నేలకొండపల్లి: ఇంట్లో పనిచేసుకుంటున్న ఓ మహిళకు పాము కాటు వేయగా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మండలంలోని కొత్త కొత్తూరుకు చెందిన గౌతమి మంగళవారం ఇంట్లో వంట చేస్తుండగా కిటికీలో నుంచి వచ్చిన పాటు కాటేసింది. దీంతో ఆమెకు స్థానికంగా చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు.

కాంగ్రెస్‌ నాయకుల నివాళి

కామేపల్లి: కామేపల్లి గ్రామ పంచాయతీ పెదల చ్చతండాకు చెందిన అజ్మీరా దస్మ ఇటీవల మృతిచెందారు. మంగళవారం ఆమె దశదినకర్మలో భాగంగా కాంగ్రెస్‌ మండల పార్టీ ఆధ్వర్యాన దస్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి జగన్నాథరెడ్డి, దేవండ్ల రామకృష్ణ, చల్లా మల్లయ్య, అజ్మీరా అర్జున్‌, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కొర్ర రాములు, భూక్యా సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కామేపల్లి: కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయంలోని హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కింపు చేపట్టారు. ఖమ్మం దేవాదాయశాఖ విభాగం ఆర్‌.సమత పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టగా.. రూ.34,655 ఆదాయం వచ్చినట్లు ఆలయ నిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్‌ అసిస్టెంట్‌ బడాటి వరప్రసాద్‌, బాచిమంచి పుల్లయ్యశర్మ, రామిరెడ్డి జగన్నాథరెడ్డి, గింజల నర్సింహారెడ్డి, తోటకూరి శ్రీనివాసరావు, భావ్‌సింగ్‌, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ప్రేమలు
వినోద	ప్రేమలు
సాయిరాం	యమధీర
ఆదిత్య	రజాకార్‌
శ్రీనివాస	భీమా
సుందర్‌	హనుమాన్‌

- ఖమ్మంగాంధీచౌక్‌

ఖమ్మం రైతుబజార్‌, సమీకృత మార్కెట్‌

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	3
వంకాయ	26		20
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	66	చుక్కకూర	3
బీర	46		20
దొండ	40	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	90	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్‌	36		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్‌	36	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం



ఎండ దడ!

నిర్మానుష్యంగా మారిన ఇల్లెందు క్రాస్‌రోడ్డు నుంచి జెడ్పీసెంటర్‌ మధ్యలోని ప్రధాన రహదారి

భగ్గుమంటున్న భానుడు
- బయటకు రావాలంటేనే జంకుతున్న జనం
- కర్ఫ్యూను తలపించేలా ఎండలు
- రక్షణ కవచాలుగా టోపీలు, చున్నీలు
- ముదిరిన ఎండలతో బెంబేలు


ఎండ వేడి నుంచి కాపాడుకుంటూ వెళ్తున్న యువతులు

ఖమ్మం సహకారనగర్‌: వేసవికాలం మొదలైన తొలిరోజుల్లోనే ఎండ వేడి నుంచి రక్షణ పొందేందుకు జనం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. భానుడి ప్రతాపానికి తట్టుకోలేక వివిధ రకాల రక్షణ కవచాలను వినియోగించేందుకు పరుగులు తీస్తున్నారు. ఉదయం 9 గంటల తర్వాత ఇంటి నుంచి బయటకు రావాలంటేనే ఆలోచించే పరిస్థితికి చేరుకున్నారు. ప్రతీ ఏడాది ఏప్రిల్‌, మేల్లో భానుడి తమ ప్రతాపం ఉగ్రరూపం చూపిస్తుండగా... ఈ సారి మాత్రం మార్చి మొదటి నుంచే తన ప్రతాపాన్ని చూపిస్తున్నారు. ఏదైనా అత్యవసర పని ఉంటే మాత్రమే ఇంటి నుంచి ప్రజలు బయటకొచ్చే పరిస్థితి నెలకొంది.


ఇల్లెందు క్రాస్‌రోడ్డు జంక్షన్‌ ఇలా..

మధ్యాహ్నం కర్ఫ్యూ మాదిరిగా..

మధ్యాహ్నం సమయాన నగరం కర్ఫ్యూను తలపిస్తోంది. ఎవరైనా ఉదయం, సాయంత్రం సమయాల్లోనే తమ పనులను చేసుకునేందుకు బయటకు వచ్చేందుకు ఆసక్తి కనబరుతుస్తున్నారు. నగరంలోని పలు ప్రధాన ప్రాంతాలైన పాత బస్టాండ్‌, కొత్త బస్టాండ్‌, ఇల్లెందు క్రాస్‌రోడ్‌, బైపాస్‌ రోడ్‌ తదితర ప్రాంతాలు మధ్యాహ్నం సమయాన నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఏ రహ దారిని చూసినా కర్ఫ్యూని తలపిస్తున్నాయి.

టోపీలు, చున్నీలే రక్షణ..

ఏదైనా పని మీద బయటకు వెళ్తున్న వాహనదారులు, పాదచారులు ఎండ నుంచి రక్షణ పొందేందుకు టోపీలు, చున్నీలు, టవళ్లను ధరించి తమ పనులు ముగించుకుంటున్నారు. ఎండ నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎండ సమయాన ఎక్కడైనా కొద్దిపాటి నీడ దొరికినా.. అక్కడకు వెళ్లి కాసేపు సేదదీరేందుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

ఉదయాన్నే పనులు ముగిస్తున్నా..



ఎండ వేడిమి నుంచి తట్టుకోలేక ఉదయం, సాయంత్రం సమయాల్లోనే పనులు ముగించుకుంటున్నా. ఈసారి మార్చిలోనే ఎండలు ముదిరాయి. ఈ ఎండలను చూస్తుంటే ఈ ఏడు వాతావరణ పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉంటాయోననే ఆందోళన ఉంది.

– వై.రవివర్థన్‌, ఖమ్మం నగరవాసి

టోపీలే రక్షణ..



ఏదైనా పనిమీద బయటకు వెళ్లేటప్పుడు ఎండ నుంచి రక్షణకు టోపీ తప్పక ధరిస్తున్నాం. ఉదయం 9 గంటల నుంచి ఎండ అధికంగా ఉండడంతో ఏదైనా అత్యవసర పని అయితేనే బయటకు వెళ్తున్నాం. మున్ముందు ఎండలను ఊహించుకుంటేనే భయం వేస్తుంది.

– రమణ, వాహనదారుడు

మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న టేకులపల్లి గ్రామస్తులు

ఖమ్మం అర్బన్‌: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి నగరంలోని 8వ డివిజన్‌ టేకులపల్లి ప్రజలు మంగళవారం పాలాభిషేకం చేశారు. టేకులపల్లి ఆంజనేయస్వామి గుడికి సంబంధించి సుమారు రూ.300 కోట్ల విలువైన భూములు కబ్జా కాకుండా కాపాడినందుకు కృతజ్ఞతగా మంగళవారం శ్రీశ్రీ సర్కిల్‌ ఆలయ భూముల వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. 1966 సంవత్సరంలో కన్నా లాలిసింగ్‌ ఆంజనేయ స్వామి దేవాలయానికి దేవుడి ధూప దీప నైవేద్యం కోసం 3.10 ఎకరాల స్థలాన్ని దానం చేశారని, ఆ తర్వాత కాలంలో కొంత మంది వ్యక్తులు ఇట్టి భూమిని విక్రయించేందుకు ప్రయత్నించారు. ఈ భూమిని విక్రయించకుండా టేకులపల్లివాసులంతా గత కొంతకాలం వరకూ న్యాయపోరాటం చేశాక ఇటీవల మంత్రి తుమ్మలను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ధరణి రికార్డులలో నమోదు చేసి దేవాలయ భూములు కాపాడాలని ఆదేశించారు. అధికారులు వెంటనే స్పందించి 3.10 ఎకరాల భూమిని ధరణి రికార్డులో ఎక్కించి భూమి రక్షణ కోసం కాంపౌండ్‌ వాల్‌ నిర్మాణం చేపడతామని తెలుపగా.. మంత్రికి టేకులపల్లి ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

ఖమ్మంమయూరిసెంటర్‌: మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే ధర్మభిక్షానికి మనమిచ్చే నివాళి అని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు పేర్కొన్నారు. మంగళవారం మాజీ ఎంపీ, గీత పనివారుల సంఘం వ్యవస్థాపకుడు ధర్మభిక్షం వర్ధంతిని స్థానిక గిరిప్రసాద్‌ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత ధర్మభిక్షం చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరుతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దూసరి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె.జానిమియా, యర్ర బాబు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, పైడి ఏసు, గాదె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు చీరల పంపిణీ

ఖమ్మంరూరల్‌: మండలంలోని ఏదులాపురం పారిశుద్ధ్య కార్మికులకు మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆధ్వర్యాన మంగళవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిగణేశ్‌నగర్‌ కమిటీ అధ్యక్షుడు పోట్ల శ్రీనివాస్‌ మాట్లాడుతూ.. మానవతా దృక్పథంతో పేదలకు చీరలు అందించినట్లు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జిల్లా అధ్యక్షురాలు తోటకూర అంజమ్మ, జగదీశ్‌, హైమావతి, ప్రసాద్‌, రమేశ్‌, నరేందర్‌రెడ్డి, ఆర్‌.శ్రీనివాస్‌, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, పుల్లారావు, జోగారావు, వీరయ్య, రుక్మిణి పాల్గొన్నారు.

పెండింగ్‌ వేతనాలు మంజూరు చేయాలి


డీఆర్‌డీఓకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్‌: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు, బీఎఫ్‌టీలకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను మంజూరు చేయాలని కోరుతూ డీఆర్‌డీఓ సన్యాసయ్యకు మంగళవారం ఐడీఓసీలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షుడు పగిడిపల్లి మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్‌లు మాట్లాడుతూ.. ప్రతీ నెల 1వ తేదీన తమకు వేతనాలు వచ్చేలా చూడాలని, వేతనాలు ఆలస్యంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దీనిపై డీఆర్‌డీఓ స్పందిస్తూ వేతన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు షేక్‌ నజీర్‌, గౌరవ సలహాదారులు మద్దాలి శ్రీనివాస్‌, కోశాధికారి ఆదుర్తి రమేశ్‌, ఉపాధ్యక్షుడు దండాల నరసింహారెడ్డి, జాయింట్‌ సెక్రటరీలు బి.డేవిడ్‌ రాజు, ఎల్‌.నాగారత్నం(వాణి), ప్రచార కార్యదర్శి సపావత్‌ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు పి.విజయలక్ష్మి, వేల్పుల ముత్తయ్య, ఎన్‌.గోపాల్‌, ఎ.సౌజన్య, సభ్యులు బంధం లక్ష్మీనారాయణ, తుమ్మల ప్రవీణ్‌, ఉష, మమత, రాజు, చారి, హుస్సేన్‌, కుమార్‌, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

కూసుమంచి: కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు రైతుబంధు పథకం, రూ. 2లక్షల రుణమాఫీ హామీలను వెంటనే అమలు చేసి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీపీఎం పాలేరు డివిజన్‌ కమిటీ కన్వీనర్‌ బుగ్గవీటి సరళ తెలిపారు. మంగళవారం కూసుమంచిలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత యాసంగి సీజన్‌కు పంటలకు నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయని, ఎకరాకు సుమారు రూ. 25వేల నుంచి రూ. 30వేల వరకు నష్టపోయారన్నారు. ఈ నష్టాన్ని రైతులకు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్‌ చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, బాసునాయక్‌, ఎ.భారతి, బిక్కసాని గంగాధర్‌, రాధాకృష్ణ, కర్ణబాబు, వీరారెడ్డి వెంకటయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా..


ఏసీపీతో టీయూడబ్ల్యూజే నాయకులు

ఖమ్మంరూరల్‌: కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు విలేకరులపై నమోదైన కేసు విషయంలో అన్ని విషయాలు విచారించి విలేకరులకు న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇచ్చినట్లు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ మంగళవారం తెలిపారు. రూరల్‌ ఏసీపీ కార్యాలయంలో ఆదినారాయణ ఆధ్వర్యాన ఏసీపీ తిరుపతిరెడ్డిని యూనియన్‌ నాయకులు కలిసి విలేకరులపై నమోదైన కేసు వివరాలను ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన స్పందించి అన్ని రకాలుగా విచారణ చేసి న్యాయం చేస్తామని తెలిపారు. ఏసీపీని కలిసిన వారిలో ఎలక్ట్రానిక్‌ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్‌, నాయకులు ఉపేందర్‌, భాస్కర్‌, ఎ. జగదీష్‌, షేక్‌.జానీపాషా, అశోక్‌, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో వర్క్‌షాప్‌

ఖమ్మం సహకారనగర్‌: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఐడియాథన్‌ వర్క్‌షాపు దోహదపడుతుందని ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్‌ గుండాల కృష్ణ అన్నారు. మంగళవారం కళాశాలలో ఐడియాథన్‌ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రీసెర్చ్‌ డెవలప్‌మెంట్‌ ఇన్నోవేషన్‌ ఓరియంటేషన్‌ (ఆర్‌డీఐఓ) ఆధ్వర్యాన ఐదు రోజుల పాటు జరుగనున్న ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్నిచ్చి, ఒక మంచి నమూనాగా తీర్చడంపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్‌ కరస్పాండెంట్‌ జి.ధాత్రి, అకాడమిక్‌ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్‌, జి.ప్రవీణ్‌కుమార్‌, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్‌ రాజ్‌కుమార్‌, ఆర్‌డీఐఓ సీఈఓ కార్తీక్‌, ఎన్‌.శ్రీకాంత్‌, టీపీఓ సవిత, కో ఆర్డినేటర్‌ ప్రభాకర్‌, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ


ర్యాలీలో మాట్లాడుతున్న పీవైఎల్‌ నాయకులు

ఖమ్మంరూరల్‌: మండలంలోని కాచిరాజుగూడెంలో పీడీఎస్‌యూ, పీవైఎల్‌ ఆధ్వర్యాన ఆదివారం భగత్‌సింగ్‌ 93వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో యువకులు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం పీవైఎల్‌ జిల్లా కార్యదర్శి జి.రమేశ్‌ మాట్లాడుతూ మత ప్రాతిపదికన సాగే నీచ రాజకీయాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నాటి యూపీఏ పాలన నుంచి నేటి బీఆర్‌ఎస్‌, బీజేపీ పాలకులు అందరూ దేశాన్ని తెగనమ్మే విధానాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు శీలం సుదర్శన్‌, మాదారపు ఉమాశంకర్‌, ఎం.ఉప్పలయ్య, కె.జానకిరామయ్య, లింగయ్య, మధు, రవి, వెంకన్న, మల్లయ్య, తోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి 'గోటి తలంబ్రాలు'


ఖమ్మంగాంధీచౌక్‌: తలంబ్రాలను గోటితో వలుస్తున్న మహిళలు

ఖమ్మంగాంధీచౌక్‌/రఘునాథపాలెం: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో ఏప్రిల్‌ 17న వైభవంగా నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి ఖమ్మం నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం పూజలు చేశాక గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మంకు చెందిన శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి ఆధ్వర్యాన మహిళలు ఏకరూపు దుస్తులను ధరించి గోటింబ్రాలు వలిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షకురాలు రెంటాల సమత, దేవాలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే రఘునాథపాలెం మండలంలోని ఈర్లపుడి గ్రామంలో గత నెల రోజులుగా గ్రామ రామాలయ కమిటీ ఆధ్వర్యాన వలిచిన గోటి తలంబ్రాలను గ్రామ సర్పంచ్‌ కేలోత్‌ దేవ్‌సింగ్‌ ఆధ్వర్యాన మంగళవారం పాదయాత్రగా 20 మంది భక్తులు భద్రాద్రి రామాలయ కమిటీకి అందించినట్లు సర్పంచ్‌ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పరుచూరి శేషగిరి, మొగిలిశెట్టి ముత్తయ్య, పల్లెలపాటి పాపయ్య, సత్యనారాయణ,నరిసింహరావు తదితరులు భక్తులు ఉన్నారు.

ఈర్లపుడిలో బయటపడిన అమ్మవారి విగ్రహం


అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలోని ఈర్లపూడి గ్రామంలో ధరావత్‌ రామ వ్యవసాయ భూమిలో మారెమ్మ అమ్మవారి విగ్రహం బయటపడింది. గ్రామానికి చెందిన ఓ యువకుడు ఖమ్మంలో కోచింగ్‌ తీసుకుంటూ ఖాళీగా ఉంటున్నాడు. ఆయనకు ఒంటి మీదికి దేవుడొస్తాడని గ్రామస్తులు చెబుతున్నారు. గత శనివారం నాడు దేవుడు ఒంటి మీదకు వచ్చి తమ పొలంలో వేపచెట్టు కింద దుర్గామాత వెలిసిందని చెప్పాడు. రాత్రి మూడు గంటల సమయంలో వారి కుటుంబ సభ్యులు వెళ్లి విగ్రహాన్ని వెలికితీశారు. గ్రామస్తులు అక్కడికి వెళ్లి పూజలు చేస్తున్నారు.

అంకమ్మ జాతర ప్రారంభం


జాతరలో ప్రభ బండ్ల ఊరేగింపు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొలుత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాక గ్రామంలో ప్రభ బండ్లను ఆట,పాటలతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. మూడు రోజుల పాటు జరిగే జాతరలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుండగా.. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు జాతరను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తిరిగివచ్చారు.

రేపు తిరుపతమ్మతల్లి కల్యాణం

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామంలోని గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి కల్యాణ మహోత్సవ కార్యక్రమం రేపు(గురువారం) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనుండగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అన్నం ఫౌండేషన్‌కు.. మతిస్థిమితం లేని వ్యక్తి


ఖమ్మంకు తరలిస్తున్న ఫౌండేషన్‌ బాధ్యులు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని జాతీయ రహదారి వంతెన కింద మతిస్థిమితం లేని ఓ వ్యక్తిని స్థానికులు అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. వంతెన కింద గత కొద్ది రోజులుగా కనీసం ఒంటి మీద సరిగా బట్టలు లేకున్న గుర్తు తెలియని వ్యక్తి ఉంటున్నాడు. ఈ విషయాన్ని స్థానికులు అన్నం ఫౌండేషన్‌ చైర్మన్‌ అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వగా.. మంగళవారం వారు అక్కడకు చేరుకుని సదరు వ్యక్తిని ట్రస్ట్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎస్సై కోడేత్రాచు, కానిస్టేబుల్‌ చరణ్‌సింగ్‌, గ్రామ పెద్దలు ఏటుకూరి రామారావు, జెర్రిపోతుల సత్యనారాయణ, గరిడేపల్లి రామారావు, జెర్రిపోతుల అంజిని తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషణ పక్షోత్సవం

కూసుమంచి: మండలంలోని పోచారం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్షోత్సవంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. కేంద్రం ఉపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ.. సంపూర్ణ ఆరోగ్యం, సమతుల ఆహారం తీసుకోవడంతో వ్యాధి రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. వెంకట్రాంపురం అంగన్‌వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు రెడ్డిమళ్ల లక్ష్మి, ఆయాలు దాసరి పెటమ్మ, శాంతమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నేలకొండపల్లి: ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకంతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్‌ నాయకుడు నెల్లూరి భద్రయ్య కోరారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్‌ సెంటర్‌ను మంగళవారం పరిశీలించిన ఆయన ఉద్యోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం భద్రయ్య విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు కార్పొరేట్‌ స్థాయి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది కూడా అందుకనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైశా శంకర్‌, దుంపల రవికుమార్‌, యడవల్లి హుస్సేన్‌ గౌడ్‌, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'అమ్మే దేవత రా.. నాన్నే దేవుడు రా..' సీడీ ఆవిష్కరణ


సీడీని ఆవిష్కరిస్తున్న సుదర్శన్‌, సరళ

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన ప్రజా నాట్యమండలి మండల కార్యదర్శి గండమల్ల ఉపేందర్‌ రచించి.. నృత్య రూపకం ద్వారా తయారు చేసిన 'అమ్మే దేవత రా.. నాన్నే దేవుడు రా..' సీడీని మంగళవారం బచ్చోడులో సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్‌, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో అంతరించిపోతున్న నైతిక విలువలను పెంపొందించడం కోసం వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలి, మన బాధ్యతను ఎలా మసలుకోవాలో వృద్ధులపైన రచించి నృత్య రూపకం ద్వారా సీడీని రూపొందించడం అభినందనీయమని, భవిష్యత్‌లో ఉపేందర్‌ మరిన్ని సీడీలు తీసి సమాజానికి అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎస్‌డీ బషీరుద్దీన్‌, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్‌, సీపీఐ ఎంఎల్‌ ప్రజాపంథా మాస్‌లైన్‌ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు, వీరన్న, వెంకటేశ్‌, ఉపేందర్‌రెడ్డి, రమేశ్‌, జ్యోతి పాల్గొన్నారు.

అటెన్షన్‌ ప్లీజ్‌



గుంత.. చింత!



నగరంలోని ఎఫ్‌సీఐ గోడౌన్‌ వద్ద మిషన్‌ భగీరథ పైపులైన్‌ లీకేజీతో సిబ్బంది పైపుకు మరమ్మతులు చేసి గుంతను సరిగ్గా పూడ్చలేదు. దీంతో ఆ గుంత రోజురోజుకు పెద్దగా మారడంతో ఇదిగో ఇలా తయారై రోడ్డు కోతకు గురవుతోంది. ఇప్పుడు చిన్న గుంత కాస్త పెద్దదిగా మారడంతో ప్రమాదకరంగా ఉంది. అయితే గుంతను గమనించకుండా రోడ్డు పక్కగా వెళ్లిన ద్విచక్రవాహనదారులు అందులోకి దిగి కిందపడిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ గుంతను పూడ్చి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

- ఖమ్మంమయూరిసెంటర్‌